ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది:12.05.2025 సమయం:19.45 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రాత్రి 8 గంటలకు దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు.
2. భారత్ పోరు ఉగ్రవాదులపైన, వారి మౌలిక సదుపాయాల పైన మాత్రమేనననీ, పాకిస్తాన్ సైన్యంపై కాదని వైమానిక దళ కార్యకలాపాల డైరెక్టర్ జనరల్ ఎయిర్ మార్షల్ ఎ.కె. భారతి స్పష్టం చేశారు.
3. రష్యా, ఉక్రెయిన్ ల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలన్ స్కీ తెలియజేశారు.
4. టెస్ట్ ఫార్మాట్ తనకెన్నో పాఠాలు నేర్పిందని టెస్ట్ క్రికెట్ రిటైర్మెంట్ సందర్భంగా భారత స్టార్ క్రికెట్ ఆటగాడు విరాట్ కోహ్లీ అన్నారు.

------------------------

**PM-ADDRESS**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రాత్రి 8 గంటలకు దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రధానమంత్రి ప్రసంగించడం ఇదే మొదటిసారి. కాగా ప్రధానమంత్రి ఈ మధ్యాహ్నం కొత్త ఢిల్లీలోని తమ నివాసంలో

ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రక్షణ దళాల ప్రధాన అధికారి అనిల్ చౌహాన్, త్రివిధ దళాల అధిపతులు, సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**NSD**

**--------------------**

**DEFENCE BRIEFING**

భారత్ పోరు ఉగ్రవాదులపైన వారికి ఆశ్రయంగా ఉన్న మౌలిక సదుపాయాల పైన మాత్రమేనని పాకిస్తాన్ సైన్యంపై కాదని వైమానిక దళ కార్యకలాపాల డైరెక్టర్ జనరల్ ఎయిర్ మార్షల్ ఎ.కె. భారతి స్పష్టం చేశారు. అయితే పాకిస్తాన్ సైన్యం జోక్యం చేసుకుని ఉగ్రవాదులకు దన్నుగా నిలిచిందని, అందువల్ల భారత్ సైన్యం స్పందించవలసి వచ్చిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ పై ఢిల్లీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ..ఆపరేషన్ లో పాక్ పౌరులకు, సైనిక వ్యవస్థకు నష్టాన్ని తగ్గించేందుకు భారత సైన్యం చేసిన కృషిని గురించి వివరించారు. భారత సైన్యం, నౌకా దళం, వైమానిక దళాలకు చెందిన సమగ్ర రక్షణ వ్యవస్థలను 8 అంచేలుగా ఏ విధంగా మోహరించిన విధానాన్ని గురించి వివరించారు. పటిష్టమైన వైమానిక దళ రక్షణ వ్యవస్థలో బహుళ విధాలైన ఏడీ సెన్సార్లు, ఆయుధ వ్యవస్థలున్నాయని ఎయిర్ మార్షల్ ఏ.కె. భారతీ వివరించారు.

**--------------- బైట్ ఎ. కె. భారతి ---------------**

శత్రువుకు చెందిన డ్రోన్లను, యుద్ధ విమానాలను, క్షిపణులను ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ద్వారా అడ్డుకుని మన దేశం వైపు నష్టాలను కనీస స్థాయికి తగ్గించేందుకు

చేసిన కృషిని గురించి సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్,లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ చెప్తూ తాము ముందస్తుగా పూర్తి సన్నద్ధతను సంతరించుకున్నామని తెలిపారు. ఈ నెల 9, 10 తేదీల రాత్రి వేళ పాకిస్తాన్ వైమానిక దళం మన వైమానిక స్థావరాల పైన లాజిస్టిక్ ఇంస్టలేషన్స్ పైన దాడికి పూనుకున్నప్పుడు బహుళ అంచెల డ్రోన్ వ్యతిరేక చర్యలు వైమానిక రక్షణ గ్రిడ్ ద్వారా అడ్డుకున్నామని రాజీవ్ ఘాయ్ చెప్పారు.

**--- బైట్ రాజీవ్ ఘాయ్ ------**

నావికా దళాల కార్యకలాపాల డైరెక్టర్ జనరల్ వైస్ అడ్మిరల్ ఎ.ఎన్ ప్రమోద్ మాట్లాడుతూ.. అన్ని వైపుల నుంచి వచ్చిన దాడులను గగన, వాయు, నావికా దళాలు సమన్వయంతో సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని పేర్కొన్నారు. దాడులను తటస్థీకరించటానికి బహుళ సెన్సార్లు, ఇన్పుట్లను ఉపయోగిస్తూ నిఘా కొనసాగిస్తున్నామని ఆయన అన్నారు.

**---------- బైట్ ఎ.ఎస్. ప్రమోద్ ------------**

**NSD**

---------------------------

**RESUME**

భారత్, పాకిస్తాన్ మధ్య గత వారం ఉద్రిక్తతల నేపథ్యంలో నిలిపివేసిన విమాన సర్వీసులను తిరిగి పునరుద్దరించినట్లు భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ తెలిపింది. ఉద్రిక్తతల కారణంగా ఈ నెల 15 వరకు 32 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ప్రయాణికులు ఎయిర్ లైన్స్

సంస్థలతోను, వాటి వెబ్ సైట్ల ద్వారా విమానాల రాకపోకల గురించి తెలుసుకోవచ్చని సూచించింది.

**NSD**

----------------------

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

----------------------

**UKRAINE RUSSIA TALKS**

రష్యా, ఉక్రెయిన్ ల మధ్య జరుగుతున్న యుద్దానికి ముగింపు పలకడం కోసం చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలన్ స్కీ తెలియజేశారు. సామాజిక మధ్యమ పోస్ట్ ద్వారా యుద్ధానికి ముగింపు పలకడం కోసం చర్చలకు సిద్ధంగా ఉన్నామని జెలెన్ స్కీ తెలిపారు. గురువారం టర్కీ లో రష్యా అధ్యక్షుడు చేయబోయే ప్రతిపాదనలకు వెంటనే అంగీకరించాలంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్ ను కోరిన నేపథ్యంలో జెలెన్ స్కీ ఈ ప్రకటన చేశారు. క్రెమ్లిన్ లో నిన్న జరిగిన విలేకరుల సమావేశంలో రష్యా అధ్యక్షుడు మాట్లాడుతూ కీవ్ తో ప్రత్యక్ష చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఈ చర్చల వల్ల ఉక్రెయిన్ సంక్షోభానికి శాంతియుతమైన పరిష్కారం లభిస్తుందని క్రెమ్లిన్ అదికార ప్రతినిధి తెలియచేశారు.

**NSD**

----------------------

**BUDDHA PURNIMA**

దేశ వ్యాప్తంగా బుద్ధ పూర్ణిమ వేడుకలను ఈరోజు ఘనంగా నిర్వహించారు. గౌతమ బుద్ధుని జన్మదినంతో పాటు బీహార్ లోని బోధ్ గయాలో బోధి వృక్షం కింద బుద్ధుడిగా అవతరించిన వైశాఖ పౌర్ణమిని బుద్ధ పూర్ణిమగా జరుపుకుంటారు. మన దేశంతో పాటు నేపాల్, బూటాన్, మయన్మార్, థాయిలాండ్, టిబెట్, కొరియా, లావోస్, వియత్నాం, మంగోలియా, కంబోడియా, సింగపూర్, ఇండోనేషియా, శ్రీలంక మొదలైన దేశాల్లో బుద్ధ పూర్ణిమను పర్వదినంగా జరుపుకుంటారు.

బుద్ధ పౌర్ణమి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ బౌద్ధులకు శుభాకాంక్షలు తెలిపారు. గౌతమ బుద్ధుడు అందించిన శాంతి, అహింసా, ప్రేమ, దయ సందేశం మానవాళి సంక్షేమానికి ముఖ్యమైన మంత్రంగా ఉంటుందని వారు తమ సందేశాల్లో పేర్కొన్నారు.

**NSD**

----------------------

**VIRAAT KOHLI**

టెస్ట్ క్రికెట్ కు విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించారు. 14 ఏళ్ల ఈ ప్రయాణాన్ని ఎంతో ఆస్వాదించానని ఆయన ఇన్ స్టాలో పేర్కొన్నారు. టెస్ట్ ఫార్మాట్ తనకెన్నో పాఠాలు నేర్పిందని ఉత్తమ క్రికెటర్  గా మార్చిందని ఈ కెరీర్ తనకు గర్వకారణమని కోహ్లీ పేర్కొన్నారు. కోహ్లీ తన కెరీర్ లో 123 టెస్టులు ఆడి 9వేల 230 పరుగులు చేశారు. ఇందులో 30 సెంచరీలు, 31 ఆఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇప్పటికే కోహ్లీ

టీ20ల నుంచి తప్పుకున్నారు. ఆయన ఇకపై వన్డే ఇంటర్ నేషనల్ మ్యాచ్ లు మాత్రమే ఆడతారు.

**NSD**

-----------------------

**US-CHAINA TRADE TALKS**

అమెరికా, చైనా దేశాల మధ్య వాణిజ్య వివాదాన్ని తగ్గించే లక్ష్యంతో జరిగిన చర్చలు సానుకూలంగా ముగిశాయి. స్విట్జర్లాండ్ లోని జెనీవాలో  ఇరు దేశాల మధ్య జరిగిన వాణిజ్య చర్చలలో గణనీయమైన పురోగతి లభించిందని ఇరు దేశాలు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. దీనిప్రకారం  అమెరికా, చైనా ఉత్పత్తులపై విధించే 145 శాతం సుంకాన్ని 30 శాతానికి తగ్గించగా, చైనా, అమెరికా దిగుమతులపై విధించే 125 శాతం సుంకాన్ని 10 శాతానికి తగ్గిస్తుంది. స్థిరమైన, దీర్ఘకాల ఆర్థిక వాణిజ్య సంబంధాల ప్రాముఖ్యతను ఇరు దేశాలు గుర్తించినట్టు ఆ ప్రకటనలో తెలియచేశారు. ఆర్థిక, వాణిజ్య సమావేశాలను కొనసాగించడానికి ఇరు దేశాలు అంగీకారం తెలిపాయి.  ఈ సమావేశం లో అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్, అమెరికా వాణిజ్య ప్రతినిధి jamieson greer తో పాటు చైనా వైస్ ప్రీమియర్ హి లిఫెంగ్ అధ్యక్షత వహించారు.

**NSD**

-----------------------

**DELHI - LG SOLAR PLANT**

న్యూఢిల్లీలో విధానసభ వద్ద ఈరోజు 500 కిలోవాట్ల సౌర శక్తి ప్లాంట్ కి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా, ముఖ్యమంతి రేఖాగుప్తా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ సక్సేనా మాట్లాడుతూ ఈ సౌర శక్తి

ప్లాంట్ నిర్మాణం రాష్ట్ర ఆర్థిక సుస్థిరతకు ప్రభుతం కట్టుబడి ఉండటాన్ని ప్రతిబింబిస్తుందనీ అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం  దూరదృష్టి కలిగి ఉందని, ఇది కేవలం ప్లాంట్లను స్థాపించటం మాత్రమే కాకుండా ఆవిష్కరణలకు సంకేతమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేఖ గుప్తా మాట్లాడుతూ ఢిల్లీ ప్రభుత్వం క్లీన్ ఢిల్లీ, గ్రీన్ ఢిల్లీ అన్న లక్ష్యానికి అంకితమై ఉందని అన్నారు. దేశ రాజధానిలో ప్రస్తుత విద్యుత్ వినియోగం ఎనిమిది వేల మెగావాట్లుగా ఉందని, 500 కిలోవాట్ల సౌర శక్తి ప్లాంట్ వల్ల విద్యుత్ ఖర్చులు 15 లక్షల రూపాయలు తగ్గవచ్చని, దీనివల్ల ఢిల్లీ ప్రజలు లబ్ధి పొందుతారని రేఖాగుప్తా తెలిపారు.

**NSD**

---------------------

**INDIA - MALDIVES SUPPORT**

మాల్దీవ్స్ ఆర్థిక సుస్థిరతను పెంపొందించడం కోసం చేపట్టబోయే ఆర్థిక సంస్కరణలకు భారత్ అందిస్తున్న  50 మిలియన్ డాలర్ల ప్రభుత్వ ట్రెజరీ బిల్లు సహాయంపై మాల్దీవ్స్ కృతజ్ఞత తెలియచేసింది. భారత దేశం చేసిన ఈ సహాయం ఇరు దేశాల మధ్య స్నేహాన్ని ప్రతిబింబిస్తుందని మాల్దీవ్స్ విదేశాంగ శాఖ మంత్రి అబ్దుల్లా ఖలీల్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదిక ద్వారా తెలియచేశారు.

**NSD**

---------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 20 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

----------------------

**SANJIO EP-I**
**12.05.2025**

**PM-ADDRESS**

Prime Minister Narendra Modi will address the nation at 8 this evening. Mr. Modi's address comes in the wake of Operation Sindoor which was launched by India after the barbaric terrorist attack in Pahalgam in which 25 Indians and one Nepali citizen were killed. In the retaliatory action India destroyed multiple terror and military locations across Pakistan and killed over 100 terrorists.

Earlier this afternoon, Prime Minister Narendra Modi chaired a high-level meeting at his residence in New Delhi. Union Defence Minister Rajnath Singh, External Affairs Minister Dr. S Jaishankar, National Security Advisor Ajit Doval, Chief of Defence Staff General Anil Chauhan, Chiefs of the three Armed Forces, and several senior officials attened the meeting.

---

**<<<>>> PRIYA/PALLAVI/1642**

**KAH DP-I**
**12.05.2025**

**REV. PM-MEET**

Prime Minister Narendra Modi **chaired** a high-level meeting at his residence in New Delhi. Union Defence Minister Rajnath Singh, External Affairs Minister Dr. S Jaishankar, National Security Advisor Ajit Doval, Chief of Defence Staff General Anil Chauhan, Chiefs of the three Armed Forces, and several senior officials **have attended** the meeting.

---

**<><>PALLAVI/1359 HRS**

**KAH:: KAMINI DP-II**
**12.05.2025**

**US-CHINA TRADE TALKS**

The United States and China today agreed to drastically roll back tariffs on each other’s goods for an initial 90-day period, in a surprise breakthrough that has de-escalated a punishing trade war and buoyed global markets. The announcement, which was made in a joint statement, comes after a weekend of marathon trade negotiations at Geneva in Switzerland by officials from the world’s two largest economies, during which both sides touted substantial progress. According to the joint statement, the US will temporarily lower its tariffs on Chinese goods by Wednesday from 145 per cent to 30 per cent, while China will cut its levies on American imports from 125 per cent to 10 per cent. The statement said, both sides recognize the importance of a sustainable, long-term, and mutually beneficial economic and trade relationship. The two sides also agreed to establish a mechanism to continue discussions about economic and trade relations, led by Chinese Vice Premier He Lifeng and US Treasury Secretary Scott Bessent and US Trade Representative Jamieson Greer. The statement said, the discussions may be conducted alternately in China and the United States, or a third country upon agreement of the Parties. As required, the two sides may conduct working-level consultations on relevant economic and trade issues.

**SWATI/NARGIS/NET/1356**

**SANJIO EP-I**
**12.05.25**

**NEW DEFENCE BRIEFING**

Director General Air Operations, Air Marshal AK Bharti today stressed that India's fight was with terrorists and their support infrastructure and not with Pakistan military. He said it is a pity that the Pakistan military chose to intervene and bat for the terrorists which compelled Indian Armed Forces to respond in kind. Briefing media in Delhi on Operation Sindoor, Air

Marshal Bharti gave details about how Indian Forces minimised damage to both civilian and military infrastructure of the country during Operation Sindoor. He spoke about the layered and integrated air defence systems put in place by the Indian Armed Forces, which includes the assets of the Indian army and Indian Navy, in addition to air defence assets of IAF. DGAO said this robust Air Defence, AD system comprises of a large variety of multi layered AD sensors and weapons systems.

**(S/B AK BHARTI)**

Air Marshal Bharti informed that numerous waves of drones and unmanned combat aerial vehicles employed by Pakistan were thwarted by the indigenously developed soft and hard kill counter-UAS systems and the well-trained Indian Air Defence personnel. He said India's battle-proven systems stood the test of time. He also highlighted the stellar performance of the indigenous air defence systems like the Akash system. He acknowledged that putting together and operationalising of the potent AD environment has been possible over the last decade due to unwavering budgetary and policy support from the government of India in acquiring state of the art equipment and weapons system.

**(S/B AK BHARTI)**

Speaking about the results achieved in countering the enemy threat over the last week, Air Marshal Bharti said Pakistan's PL-15 missile of Chinese origin missed target and loiter munitions and unmanned aerial systems were brought down. On India's offensive actions, the DGAO said India targeted the length and breadth of the adversary, citing strikes on Nur Khan airbase and **Rahim** Yar Khan airbase.

**(S/B AK BHARTI)**

Giving an overview of how air defence systems thwarted enemy drones, fighter aircraft, and missiles which resulted in minimal losses on Indian side, Director General Military Operations, Lt General Rajiv Ghai said they were well prepared in advance. He said whenever Pakistani airforce tried to target Indian airfields and logistic installations during the night of 9 and 10 May, they were deterred by multilayered counter drone and air defence grid. He emphasised that there was not a chance for Pakistan to be able to penetrate India's air defence.

**(S/B LT GEN RAJIV GHAI)**

The DGMO praised BSF for its cooperation in the operations. He highlighted that in every single domain that Operation Sindoor has been prosecuted, there has been absolute synergy between the three services. He said there

was full support by government, departments and agencies and the 140 crore people of the nation.

**(S/B LT GEN RAJIV GHAI)**

In his statement, Director General Naval Operations, Vice Admiral AN Pramod said Navy operates as a composite network force capable of simultaneously addressing threats emanating from all domains. These include air, surface and sub surface through amalgamation of advanced sensors synchronised on the combat management systems. DGNO said the maritime force is able to ensure persistent surveillance, detection, and identification for a comprehensive maritime domain awareness, including the airspace. He highlighted that using multiple sensors and inputs, Indian Navy is maintaining continuous surveillance to neutralise threats as they emerge.

**(S/B VICE ADMIRAL PRAMOD)**

DGNO informed that in the current standoff, the presence of Navy's Aircraft Carrier with large number of Mig 29 K fighters and Air Borne Early Warning helicopters prevented any suspicious or hostile aircraft to close the Carrier Battle Group within several hundred kilometres. He added that immediately after terror incident at Pahalgam, Indian Navy its anti missile and anti aircraft defence capability in a complex threat environment using cross platform cooperative mechanism. He said Navy's powerful Carrier Battle Group, with formidable offensive capability was able to operate with impunity and maintained an uncontested presence in the area of operations. Vice Admiral Pramod stated that this compelled the Pakistani Air Elements to remain bottled up close to the Makaran coast denying any opportunity to be a threat in maritime space. He emphasised that the Indian Navy maintains a credible capability to detect, identify and neutralize any aerial platforms that threatens its units at sea.

**(S/B VICE ADMIRAL PRAMOD)**

**<><>Anand/Ph/Suparna/1609 hrs**

**KAH DP-II 12.05.2025**

**UKRAINE-RUSSIA TALKS**

Ukrainian President Volodymyr Zelensky has expressed willingness to hold discussions with his Russian counterpart, Vladimir Putin in Turkey, to

end the ongoing conflict between the two nations. In a social media post today, President Zelensky said, they are ready to talk, to end the war.

This statement comes after US President Donald Trump called on Ukraine to immediately agree to the negotiations proposed by Russian President Putin, which can take place on Thursday in Turkey.

Yesterday, addressing reporters in the Kremlin, Russian President proposed to the Kyiv authorities to resume direct talks without preconditions that Ukraine had interrupted in 2022. Kremlin Spokesman Dmitry Peskov said President Putin's proposal to hold direct talks with the Kyiv authorities confirms a real intention to find a peaceful solution to the Ukrainian crisis.<><><>

**KOHLI**:

Indian cricket legend, batting superstar Virat Kohli has announced his retirement from Test cricket. The announcement came shortly after India's latest Test series, bringing the curtain down on a glorious red-ball career that spanned over a decade. Kohli, who made his Test debut in 2011, played 123 matches in his career, scoring 9,230 runs. This includes 30 centuries and 31 half-centuries. Known for his aggressive batting style and unmatched intensity, he also led India to historic overseas wins and held the captaincy from 2014 to 2022. He has already retired from T20s. From now, he will only play One Day Internationals (ODIs). (NSD)-8

**RESUME**: Thirty two airports which were temporarily closed for civil Aircraft operation have been opened now with immediate effect following the ceasefire between India and Pakistan. Earlier these 32 airports were closed for civil Aircraft operation till 15th of this month. In a statement, Airports Authority of India has recommended travellers to check flight status directly with Airlines and monitor Airlines' websites for regular updates. NSD

**DELHI-LG SOLAR PLANT**

Delhi Lieutenant Governor Vinai Kumar Saxena and Chief Minister Rekha Gupta today laid the foundation stone of 500 kw Solar Power Plant at Delhi Vidhan Sabha.This initiative reflects the government's commitment

to clean energy adaption and environment sustainability.

Addressing the event, Delhi LG Vinay Kumar Saxena Vinay Kumar Saxena said that this 500 kw solar power plant represents a genuine commitment by the government to environmental sustainability. He noted that the Delhi Government is actively promoting solar energy initiatives. He remarked that the Delhi Assembly is a distinctive heritage site that reminds us of our responsibilities. Mr Saxena said that this initiative demonstrates that the current government of Delhi possesses a visionary outlook. It signifies not merely the establishment of a plant but the inception of innovation. Delhi Chief Minister Rekha Gupta said our government is dedicated to the mission of Clean Delhi, Green Delhi. She noted that the current electricity consumption of the National Capital stands at eight thousand megawatts, presenting a challenge to meet this demand. She added that this 500 kw Solar Power Plant is expected to reduce electricity costs by 15 lakh rupees. Mrs Gupta said that this reduction in expenditure will benefit the residents of Delhi.

## INDIA-MALDIVES SUPPORT

Maldives has expressed gratitude to India for offering a Government Treasury Bill of 50 million dollars, which has supported the island nation in its fiscal reform efforts towards economic stability. Maldivian Foreign Minister Abdulla Khaleel posted on X that timely assistance by India reflects the close bonds of friendship between the two countries and will support the government's ongoing efforts to implement fiscal reforms for economic resilience.

The extension of the subscription, done at the request of the Maldivian government, remains interest-free. Since March 2019, the Government of India has facilitated the annual subscription and rollover of such Treasury Bills by SBI under a unique Government-to-Government arrangement. This measure is part of India’s emergency financial assistance to the Maldives.